रजिस्टी सं डी--२२१
Registered No. D--221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

[PRICE : Rs: 5.00 Paise
మూల్యము: రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

भाग XVI अनुभाग 1

**Part XVI Section 1**

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురించబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं ३ | नई दिल्ली | सोमवार | ९ अगस्त, १९९३ / १८ श्रावण, १९१५ शक | खंड ८ |
| No. 3 | New Delhi | Monday | 9th August, 1993 / 18th Sravanam, 1915 Saka | Vol. 8 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | సోమవారము | 9 ఆగస్టు, 1993 / 18 శ్రావణం, 1915 శక | సంపుటము 8 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 28th July, 1993/6th Sravanam, 1915 Saka

The translations in Telugu of the following, namely :–

(1) The Cooperative Societies Act, 1912 (Act 2 of 1912); (2) The Societies Registration Act, 1860 (Act 21 of 1860); (3) The Handlooms (Reservation of Articles for Production) Act, 1985 (Act 22 of 1985); (4) The Carriers Act. 1865 (Act 3 of 1865); (5) The Explosives Act, 1884 (Act 4 of 1884) and (6) The Disturbed Areas (Special Courts) Act, 1976 (Act 77 of 1976) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts ( Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 22 జూలై, 1993/6 శ్రావణం, 1915 శక

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది కోపరేటివ్ సొసైటీస్ యాక్టు, 1912 (1912 లోని 2వ చట్టము); (2) ది సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్టు, 1860 (1860 లోని 21వ చట్టము); (3) ది హ్యాండ్‌లూమ్స్ (రిజర్వేషన్ ఆఫ్ ఆర్టికల్స్ ఫర్ ప్రొడక్షన్) యాక్టు, 1985 (1985 లోని 22వ చట్టము); (4) ది క్యారియర్స్ యాక్టు, 1865 (1865 లోని 3వ చట్టము); (5) ది ఎక్స్‌ప్లోజివ్స్ యాక్టు, 1884 (1884 లోని 4వ చట్టము) మరియు (6) ది డిస్టర్బ్‌డ్ ఏరియాస్ (స్పెషల్ కోర్ట్స్) యాక్టు, 1976 (1976 లోని 77వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# సహకార సంఘాల చట్టము, 1912

(1912 లోని 2వ చట్టము)

(1 మార్చి, 1912)

సహకార సంఘాలకు సంబంధించిన శాసనమును సవరించుటకైన చట్టము.

వ్యవసాయదారులలో, చేతి పనివారలలో, పరిమిత ఆదరువులు గల వ్యక్తులలో పొదుపును, స్వావలంబనమును పెంపొందించుటకై సహకార సంఘాల ఏర్పాటును మరింత సుకరం చేయుట, అందు నిమిత్తమై సహకార సంఘాలకు సంబంధించిన శాసనమును సవరించుట ఉపయుక్తమైనందున, ఇందుమూలంగా ఈ క్రింది విధంగా శాసనము చేయడమైనది:-

## ప్రారంభిక

1. (1) ఈ చట్టాన్ని సహకార సంఘాల చట్టము, 1912 అని పేర్కొన వచ్చును, మరియు — సంగ్రహనామము, విస్తరణ.

(2) ఇది, 1956 నవంబరు 1వ తేదికి అవ్యవహితపూర్వం భాగము-బీ రాజ్యాలలో చేరియుండిన రాజ్యక్షేత్రాలు మినహా యావద్భారత దేశానికి విస్తరించును.

2. ఈ చట్టములో, విషయగతమైన, లేక సందర్భగతమైన విరుద్ధమేదేని ఉన్ననే తప్ప,- — నిర్వచనములు.

(ఏ) "ఉపవిధులు" అనగా తత్సమయమున అమలునందుండి రిజిస్ట్రరు చేసిన ఉపవిధులు అని అర్థము; ఈ పదపరిధిలో ఉపవిధుల యొక్క సవరణలు రిజిస్ట్రరుచేసినవి కూడ చేరియుండును.

(బీ) "కమిటీ" అనగా, రిజిస్టరైన సంఘ వ్యవహారాల నిర్వహణ అప్పగింపబడినట్టి పాలకవర్గమని అర్థము;

(సీ) "సభ్యుడు" అను పదపరిధిలో సంఘమును రిజిస్ట్రరు చేయుట కొరకైన దరఖాస్తులో సంతకంచేసిన వ్యక్తి, మరియు రిజిస్టరైన తరువాత, ఉపవిధులను, మరియు ఏవేని నియమాల ననుసరించి, సభ్యుడుగా చేర్చుకొనబడిన వ్యక్తి చేరియుందురు;

(డీ) "అధికారి" అను పదపరిధిలో అధ్యక్షుడు (ఛైర్మను) కార్యదర్శి, కోశాధికారి, కమిటీ సభ్యుడు లేదా సంఘ కార్యకలాపాలకు సంబంధించి, నియమాల క్రింద గాని ఉపవిధుల క్రింద గాని ఆదేశముల నిచ్చుటకు అధికారం గల ఇతర వ్యక్తి చేరియుండును;

(ఈ) "రిజిస్టరైన సంఘము" అనగా ఈ చట్టము క్రింద రిజిస్టరైన లేదా రిజిస్టరైనట్లు భావింపబడిన సంఘమని అర్థము;

(ఎఫ్) "రిజిస్ట్రారు" అనగా, ఈ చట్టము క్రింద సహకార సంఘాల రిజిస్ట్రారు యొక్క కర్తవ్యములను నిర్వర్తించుటకు నియుక్తుడైన వ్యక్తియని అర్థము;

(జీ) "నియమాలు" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమాలని అర్థము.

## <u>రిజిస్ట్రీకరణ</u>

రిజిస్ట్రారు.

3. రాజ్య ప్రభుత్వం, రాజ్యానికి లేదా అందలి ఏదేని భాగానికి సహకార సంఘాల రిజిస్ట్రారుగా ఒక వ్యక్తిని నియమించవచ్చును; అట్టి రిజిస్ట్రారుకు సహాయం చేయుటకై వ్యక్తులను నియమించవచ్చును; మరియు సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా, ఎవరేని అట్టి వ్యక్తులకు, ఈ చట్టము క్రింద రిజిస్ట్రారుకు గల అధికారాలన్నింటిని లేదా వాటిలో వేటిన్నైనను ఒసగవచ్చును.

రిజిస్టరు చేయదగు సంఘాలు.

4. ఇందు ఇటు పిమ్మట గల నిబంధనలకు లోబడి, సహకార సూత్రాల ననుసరించి తమ సభ్యుల ఆర్థిక హితములను అభివృద్ధిపరచుటయే ముఖ్య లక్ష్యంగా గల సంఘమును లేక అట్టి సంఘ కార్యకలాపాలను సుకరమొనర్చు లక్ష్యంతో స్థాపింపబడిన సంఘమును, ఈ చట్టము క్రింద, పరిమిత దాయిత్వంతో గాని పరిమిత దాయిత్వం లేకుండా గాని రిజిస్టరు చేయవచ్చును:

అయితే, రాజ్య ప్రభుత్వం సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఇతర విధంగా ఆదేశించిననే తప్ప,-

(1) ఏ సంఘంలో ఒక రిజిస్టరైన సంఘానికి సభ్యత్వంగలదో ఆ సంఘం యొక్క దాయిత్వం పరిమితమైయుండవలెను.

(2) తమ సభ్యులకు అప్పు ఇచ్చుటకు నిధులను ఏర్పాటు చేయు ఉద్దేశం గలదియు, సభ్యులలో అధిక సంఖ్యాకులు వ్యవసాయదారులై యున్నదియు, రిజిస్టరైన ఏ సంఘానికి గాని సభ్యత్వం లేనిదియు అయినట్టి సంఘం యొక్క దాయిత్వం అపరిమితమైయుండవలెను.

పరిమిత దాయిత్వము మరియు వాటా మూలధనము (షేర్‌క్యాపిటల్) గల సంఘం సభ్యుని హితముపై నిర్బంధనలు.

5. సంఘంలోని సభ్యుల దాయిత్వం, వాటాల (షేర్ల) ద్వారా పరిమితమై నప్పుడు, రిజిస్టరైన సంఘంకానట్టి ఏ సభ్యుడు గాని,-

(ఏ) వాటా మూలధనం(షేర్ క్యాపిటల్)లో అయిదింట ఒక వంతు గరిష్ట పరిమితికి లోబడి, నియమాల ద్వారా విహితపరచినట్టి భాగం కంటే ఎక్కువ భాగమును కలిగియుండరాదు. లేక

(బీ) సంఘపు వాటాలలో వెయ్యి రూపాయలకు మించి, ఏదేని హితమును కలిగియుండరాదు లేదా క్లెయిం చేయరాదు.

రిజిస్ట్రీకరణ షరతులు.

6. ఏదేని రిజిస్టరైన సంఘానికి సభ్యత్వంగల సంఘం కానట్టి, ఏ సంఘమునుగాని, అది పదునెనిమిది సంవత్సరాల వయసు దాటిన కనీసం పదిమంది వ్యక్తులతో కూడియుండనిచో, మరియు సంఘం యొక్క ఉద్దేశం తమ సభ్యులకు అప్పు ఇచ్చుటకు నిధులను ఏర్పాటు చేయుట అయినయెడల, అట్టి వ్యక్తులు-

(ఏ) ఒకే పట్టణంలో లేదా గ్రామంలో లేదా గ్రామ సముదాయంలో నివసించుచున్ననే తప్ప;

(బీ) రిజిస్ట్రారు ఇతర విధంగా ఆదేశించినపుడు మినహా ఒకే జనజాతికి, తరగతికి, కులానికి లేదా వృత్తికి చెందినవారై ఉన్ననే తప్ప,

ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయరాదు.

(2) ఈ చట్టము క్రింద పరిమిత దాయిత్వంతో రిజిస్టరైన ప్రతి సంఘానికి దాని పేరు చివర "లిమిటెడ్" అను పదము ఉండవలెను.

7. ఈ చట్టము నిమిత్తం, ఎవరేని వ్యక్తి వ్యవసాయదారా కాదా, లేదా ఎవరేని వ్యక్తి ఒక పట్టణంలో లేక గ్రామంలో లేదా గ్రామ సముదాయంలో నివసిస్తున్నాడా లేక, రెండు లేక ఎక్కువ గ్రామాలు ఒకే సముదాయం క్రిందికి వస్తాయా లేదా, ఎవరేని వ్యక్తి ఒకానొక జనజాతి, తరగతి, కులం లేక వృత్తికి చెందినవాడా కాదా అను ప్రశ్న ఏదైనను ఉత్పన్నమయినపుడు, ఆ ప్రశ్నపై రిజిస్ట్రారు నిర్ణయము నొసగవలెను; అతని నిర్ణయం అంతిమమై యుండును.

*కొన్ని ప్రశ్నలపై నిర్ణయము నొసగుటకు రిజిస్ట్రారుకు గల అధికారము.*

8. (1) రిజిస్ట్రీకరణ నిమిత్తం, రిజిస్టరు చేయవలసినదని ఒక దరఖాస్తును, రిజిస్ట్రారుకు పెట్టుకొనవలెను.

*రిజిస్ట్రీకరణ కొరకు దరఖాస్తు.*

(2) ఆ దరఖాస్తుపై,—

(ఏ) రిజిస్టరైన ఏ సంఘానికి గాని సభ్యత్వం లేని సంఘం విషయంలో, 6వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని షరతుల ప్రకారం అర్హతగల కనీసం పదిమంది సభ్యులు;

(బీ) రిజిస్టరైన సంఘానికి సభ్యత్వం గల సంఘం విషయంలో, రిజిస్టరైన ప్రతియొక సంఘం తరఫున తగు విధంగా ప్రాధికారం పొందిన వ్యక్తి మరియు సంఘం సభ్యులందరు రిజిస్టరైన సంఘాలు కానిచో, పదిమంది ఇతర సభ్యులు లేదా ఇతర సభ్యులు పదిమంది కంటే తక్కువ ఉన్నప్పుడు ఆ సభ్యులందరు;

సంతకం చేయవలెను.

(3) దరఖాస్తుతోపాటు సంఘం ప్రతిపాదించిన ఉపవిధుల ప్రతిని కూడ పంపవలెను మరియు, అట్టి దరఖాస్తు ఎవరిచేత మరియు, ఎవరి తరఫున పెట్టబడునో ఆ వ్యక్తులు, సంఘానికి సంబంధించి రిజిస్ట్రారు కోరిన సమాచారము నందజేయవలెను.

9. రిజిస్ట్రారు, ఈ చట్టపు నిబంధనలను మరియు నియమాలను సంఘం పాటించిందని, మరియు ప్రతిపాదించిన ఉపవిధులు చట్టానికి గాని నియమాలకు గాని విరుద్ధంగా లేవని తృప్తిచెందినచో, అతడు సబబని తలచినచో ఆ సంఘమును, దాని ఉపవిధులను రిజిస్టరు చేయవచ్చును.

*రిజిస్ట్రీకరణ.*

10. రిజిస్ట్రారు సంతకంచేసిన రిజిస్ట్రీ ధ్రువపత్రం, అందులో పేర్కొనిన సంఘం తగు విధంగా రిజిస్టరైనదనుటకు,— ఆ సంఘం యొక్క రిజిస్ట్రీ రద్దు అయినదని రుజువుచేసిననే తప్ప — నిశ్చాయక సాక్ష్యమై యుండును.

*రిజిస్ట్రీకరణకు సాక్ష్యము.*

11. (1) రిజిస్టరైన సంఘం యొక్క ఉపవిధులకు చేసిన సవరణ ఏదిగాని, అది ఈ చట్టము క్రింద రిజిస్టరైననే తప్ప శాసనమాన్యత కలిగియుండదు, ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయు నిమిత్తం, ఆ సవరణ ప్రతిని రిజిస్ట్రారుకు పంపవలెను.

*రిజిస్టరైన సంఘం యొక్క ఉపవిధుల సవరణ.*

(2) ఉపవిధులకు చేసిన సవరణ ఏదైనను, చట్టానికి గాని నియమాలకు గాని విరుద్ధంగా లేదని రిజిస్ట్రారు తృప్తిచెందినచో, అతడు సబబని తలచినచో, ఆ సవరణను రిజిస్టరు చేయవచ్చును.

(3) ఏదేని రిజిస్టరైన సంఘం యొక్క ఉపవిధులకు చేసిన సవరణను రిజిస్ట్రారు, రిజిస్టరు చేసినపుడు, అతడు ధ్రువీకరించిన సవరణ ప్రతినొక దానిని ఆ సంఘానికి ఈయవలెను; అది, ఆ సవరణ తగు రీతిగా రిజిస్టరైనదనుటకు నిశ్చాయక సాక్ష్యమగును.

## సభ్యుల హక్కులు, దాయిత్వములు

సభ్యుడు తగు రీతిగ చెల్లించునంతవరకు హక్కును వినియోగించకుండుట.

12. రిజిస్టరైన సంఘం యొక్క ఏ సభ్యుడుగాని, ఆ సంఘంలోని సభ్యత్వం విషయంలో, నియమాల ద్వారా లేక ఉపవిధుల ద్వారా విహితపరచిన పైకమును చెల్లించిననే తప్ప, లేక అట్లు చెల్లించునంతవరకు లేక ఆ సంఘంలో అట్లు విహితపరచిన హితమును ఆర్జించిననే తప్ప లేక అట్లు ఆర్జించునంతవరకు సభ్యుని హక్కులను వినియోగించరాదు.

సభ్యుల వోట్లు.

13. (1) రిజిస్టరైన సంఘం యొక్క సభ్యుల దాయిత్వం వాటాల ద్వారా పరిమితం కానియెడల, ప్రతి సభ్యుడు, మూలధనంలో అతనికి ఎంత మొత్తంలో హితం ఉన్నప్పటికిని, సభ్యుడుగా అతనికి, సంఘ వ్యవహారాలలో ఒక వోటు మాత్రమే ఉండును.

(2) రిజిస్టరైన సంఘం యొక్క సభ్యుల దాయిత్వం, వాటాల ద్వారా పరిమితమైనయెడల, ప్రతి సభ్యునికి, ఉపవిధుల ద్వారా విహితపరచినన్ని వోట్లు ఉండును.

(3) తమ నిధులలో కొంత భాగం ఏదేని ఇతర రిజిస్టరైన సంఘంలో పెట్టుబడి పెట్టినట్టి రిజిస్టరైన సంఘం, అట్టి ఇతర రిజిస్టరైన సంఘ వ్యవహారాల్లో వోటువేయు నిమిత్తం, తమ సభ్యులలో ఎవరినైనను తన పరోక్షి (ప్రాక్సీ)గా నియమించవచ్చును.

వాటా లేదా హితము యొక్క అంతరణపై నిర్బంధనలు.

14. (1) రిజిస్టరైన సంఘం యొక్క మూలధనంలో సభ్యునికి గల వాటాను లేదా హితమును అంతరణ చేయుట లేదా దానిపై ప్రభార హక్కును (చార్జి) కలిగించుట, ఎక్కువకెక్కువ వాటాలను లేదా హితమును కలిగియుండుటకు సంబంధించి ఈ చట్టము ద్వారా లేదా నియమాల ద్వారా విహితపరచిన షరతులకు లోబడియుండవలెను.

(2) అపరిమిత దాయిత్వం గలదిగా రిజిస్టరైన సంఘం విషయంలో, సభ్యుడు, సంఘం యొక్క మూలధనంలో తాను కలిగియున్న ఏదేని వాటాను లేదా హితమును లేదా అందులో కొంత భాగమును—

(ఏ) అతడు అట్టి వాటా లేదా హితము ఒక సంవత్సరానికి తక్కువ కాని కాలంపాటు కలిగియుండిననే తప్ప,

(బీ) సంఘానికి లేదా సంఘం సభ్యునికి అంతరణ చేసిననే తప్ప, లేక ఆ ప్రభార హక్కును కలిగించిననే తప్ప

అంతరణ చేయరాదు.

## రిజిస్టరైన సంఘాల కర్తవ్యములు

15. రిజిస్టరైన ప్రతి సంఘానికి నోటీసులను, సంసూచనలను అన్నింటిని పంపుటకుగాను నియమాల ననుసరించి రిజిస్టరు చేసిన ఒక చిరునామా ఉండవలెను. ఆ చిరునామాలో జరుగు ప్రతి మార్పును గూర్చి తెలియజేయుచు రిజిస్ట్రారుకు నోటీసు పంపవలెను. సంఘాల చిరునామా.

16. రిజిస్టరైన ప్రతి సంఘం అట్టి సంఘం యొక్క పాలనకు వర్తించు ఈ చట్టపు నియమాల యొక్క, దాని ఉపవిధుల యొక్క ప్రతిని, ఆ సంఘం రిజిస్టరైన చిరునామా వద్ద, సబబైన అన్ని వేళలందును, చార్జి ఏదియు చెల్లించనక్కర లేకుండనే తనిఖీ చేయుటకు అందుబాటులో ఉంచవలెను. చట్టము యొక్క నియమాలయొక్క ఉపవిధులయొక్క ప్రతినొక దానిని తనిఖీ కొరకు అందుబాటులో ఉంచుట.

17. (1) రిజిస్ట్రారు, రిజిస్టరైన ప్రతి సంఘం యొక్క లెక్కలను, ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి అయినను ఆడిటు చేయవలెను లేదా ఈ విషయంలో తాను వ్రాతమూలకంగా ఇచ్చు సాధారణ లేదా ప్రత్యేక ఉత్తరువు ద్వారా ప్రాధికారం హొందిన ఎవరేని ఒక వ్యక్తిచే ఆడిటు చేయించవలెను. ఆడిటు.

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింది ఆడిటులో, గడువు మీరిన బాకీలు ఏవేని ఉన్నచో వాటి పరీక్ష మరియు సంఘపు సంపత్తుల మరియు దాయిత్వముల మదింపు చేరియుండును.

(3) రిజిస్ట్రారు, కలెక్టరు లేదా రిజిస్ట్రారుచే ఈ విషయంలో వ్రాత మూలకమైన సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ప్రాధికారం హొందిన ఎవరేని వ్యక్తి, సంఘానికి చెందిన పుస్తకాలను, లెక్కలను, పత్రాలను, ప్రతిభూతులను (సెక్యూరిటీలను) అన్నింటిని అన్నివేళలందును చూడవచ్చును; సంఘమునకు చెందిన ప్రతి అధికారి సంఘ వ్యవహారములను, పనితీరును గూర్చి అట్లు తనిఖీచేయు వ్యక్తి కోరిన సమాచారము నందజేయవలెను.

## రిజిస్టరైన సంఘాల విశేషాధికారములు

18. రిజిస్టరు చేయుట వలన సంఘం, అది రిజిస్టరైన పేరుతో శాశ్వత ఉత్తరాధికారం మరియు సామాన్య మొహరుతోను, ఆస్తిని కలిగియుండుటకు, కాంట్రాక్టులు చేసుకొనుటకు, దావాలు ఇతర శాసనబద్ధ చర్యలు (ప్రొసీడింగులు) నడుపుటకు, దావాలలోనూ శాసనబద్ధ చర్యలలోను ప్రతివాదన చేయుటకు, దానిని ఏర్పాటు చేసిన ప్రయోజనం కొరకు ఆవశ్యకమగు పనులన్నియు చేయు అధికారంతో, ఒక నిగమనికాయమగును. సంఘాలు నిగమ నికాయములై యుండుట.

19. భూమి శిస్తు లేదా భూమి శిస్తుగా వసూలు చేయదగు ఏదేని డబ్బు విషయంలో ప్రభుత్వం యొక్క లేదా మక్తాకు లేదా మక్తాగా వసూలు చేయదగు ఏదేని డబ్బుకు సంబంధించి భూస్వామి యొక్క ఏదేని పూర్విక క్లెయింకు లోబడి, సభ్యుని నుండి లేదా మాజీ సభ్యుని నుండి సంఘానికి రావలసిన ఏదేని బాకీని— సంఘంయొక్క క్లెయింకు పూర్వికత.

(ఏ) అట్టి బాకీ, విత్తనాలకు లేదా ఎరువుల సరఫరాకు సంబంధించిన దైనచో లేదా విత్తనాలను లేదా ఎరువులను కొనుగోలు చేయుటకు అప్పుగా ఇచ్చిన డబ్బుకు సంబంధించినదైనచో అట్లు సరఫరా చేసిన లేదా అప్పు ఇచ్చిన తేదీ నుండి పదునెనిమిది మాసాలలోపల ఎప్పుడైనను అట్టి సభ్యునికి లేదా వ్యక్తికి చెందిన పంటల నుండి లేదా ఇతర వ్యవసాయోత్పత్తి నుండి రాబట్టుకొనుటకు;

(బీ) అట్టి బాకీ, పశువులు, పశుగ్రాసం వ్యవసాయం లేక పారిశ్రామిక పరికరాలు లేదా మిషనరీ లేదా వినిర్మాణం చేయుటకై ముడి పదార్థాల సరఫరాకు సంబంధించినదైనచో లేదా పైన తెలిపిన వాటిలో దేనినైనను కొనుగోలు చేయుటకు అప్పుగా ఇచ్చిన డబ్బుకు సంబంధించినదైనచో లేదా అట్లు సరఫరా చేసిన లేదా ఏదేని అట్టి అప్పుతో పూర్తిగాగాని, కొంతగాగాని కొనుగోలు చేసిన ఏవేని వస్తువుల నుండి లేదా అట్లు సరఫరా చేసిన లేక కొనుగోలు చేసిన ముడి పదార్థాలతో తయారైన ఏవేని వస్తువుల నుండి రాబట్టుకొనుటకు రిజిస్టరైన సంఘానికి ఇతర ఋణదాతల పైన పూర్వికత హక్కు ఉండును.

సభ్యుని వాటాలు (షేర్లు) లేదా పొతము విషయంలో ప్రభార హక్కు మరియు ముదరా.

20. సభ్యునికి లేదా మాజీ సభ్యునికి మూలధనంలో గల వాటా లేదా పొతముపై మరియు అతని డిపాజిట్లపై అట్టి సభ్యునికి లేదా మాజీ సభ్యునికి చెల్లించవలసిన ఏదేని లాభాంశం (డివిడెండు) బోనసు లేక లాభాలపై రిజిస్టరైన సంఘానికి, ప్రభారహక్కు ఉండును. మరియు సంఘం ఏదేని అట్టి ఋణమును చెల్లించుటలో లేక చెల్లించుటకు గాను ఆ సభ్యుని లేదా మాజీ సభ్యుని ఖాతాకు జమ అయిన లేక అతనికి చెల్లించవలసిన ఏదేని పైకమును ముదరా పెట్టుకొనవచ్చును.

వాటా లేదా పొతము జప్తుకు లోను కాకుండుట.

1909 లోని 3.

1907 లోని 3.

21. 20వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి రిజిస్టరైన సంఘం మూలధనంలో సభ్యుని వాటా లేదా పొతము, అట్టి సభ్యుడు తీసికొనిన ఏదేని ఋణం లేదా అతడు లోనైన ఏదేని దాయిత్వ విషయంలో న్యాయస్థానం ఇచ్చిన ఏదేని డిక్రీ లేదా చేసిన ఉత్తరువు క్రింద జప్తుకు లేదా విక్రయమునకు లోనుకాదు. మరియు, ప్రెసిడెన్సీ పట్టణముల దివాలా చట్టము, 1909 క్రింద అఫిషియల్ అస్సైనీకిగాని, ప్రొవిన్షియల్ దివాలా చట్టము, 1907 క్రింద రిసీవరుకు గాని అట్టి వాటాకు లేదా పొతమునకు హక్కు లేక దానిపై ఎట్టి క్లెయిం ఉండదు.

సభ్యులు మరణించిన మీదట పొతము యొక్క అంతరణ.

22. (1) రిజిస్టరైన సంఘం, ఎవరేని సభ్యుడు మరణించిన మీదట, ఆ మరణించిన సభ్యుని వాటాను లేదా పొతమును, ఈ విషయంలో చేసిన నియమాల ననుసరించి నామనిర్దేశితుడైన వ్యక్తికి లేదా అట్లు నామనిర్దేశితుడైన వ్యక్తి ఎవరును లేనిచో, మృత సభ్యుని వారసుడని లేదా శాసనిక ప్రతినిధియని కమిటీకి తోచునట్టి వ్యక్తికి అంతరణ చేయవచ్చును లేదా అట్టి సభ్యుని వాటాకు లేదా పొతమునకు సమానమైన విలువగా నియమాలను లేదా ఉపవిధుల ననుసరించి, నిశ్చయించిన పైకమును సందర్భానుసారంగ, అట్టి నామనిర్దేశితునికి, వారసునికి లేదా శాసనిక ప్రతినిధికి చెల్లించవచ్చును:

అయితే,-

(i) అపరిమిత దాయిత్వం గల సంఘం విషయంలో,- సందర్భాను సారంగా, అట్టి నామనిర్దేశితుడు, వారసుడు లేక శాసనిక ప్రతినిధి పైన చెప్పినట్లు నిశ్చయించబడిన మృత సభ్యుని వాటా లేదా పొతము యొక్క విలువను చెల్లించ వలసిందిగా సంఘాన్ని కోరవచ్చును.

(ii) పరిమిత దాయిత్వంగల సంఘం విషయంలో సంఘం, మృత సభ్యుని వాటాను లేక హితమును సందర్భానుసారంగా అట్టి నామనిర్దేశితుడు, వారసుడు లేక శాసనిక ప్రతినిధి, నియమాలను మరియు ఉపవిధుల ననుసరించి సంఘం యొక్క సభ్యత్వానికి అర్హుడైనట్లయితే అతనికి లేదా మృత సభ్యుడు మరణించిన తేదీ నుండి ఒక మాసంలోపల, అతడు దరఖాస్తు పెట్టుకొనిన మీదట, ఆ దరఖాస్తులో అట్లు నిర్దిష్టపరచినట్టి వ్యక్తికి అంతరణ చేయవలెను.

(2) రిజిస్టరైన సంఘం, ఆ సంఘం నుండి మృత సభ్యునికి చెల్లించ వలసిన ఇతర డబ్బంతయు సందర్భానుసారంగా, అట్టి నామనిర్దేశితునికి, వారసునికి లేదా శాసనిక ప్రతినిధికి చెల్లించవలెను.

(3) రిజిస్టరైన సంఘం ఈ పరిచ్ఛేదంలోని నిబంధనల ననుసరించి చేసిన అంతరణలు మరియు చెల్లింపులన్నియు సంఘంపై ఎవరేని ఇతర వ్యక్తి చేయు ఏదేని అభ్యర్థనపట్ల శాసనమాన్యత మరియు ప్రభావం కలిగియుండును.

23. మాజీ సభ్యుడు సభ్యత్వం కోల్పోయినప్పుడు రిజిస్టరైన సంఘానికి ఉన్నట్టి ఋణాలపట్ల అతని దాయిత్వం, అతడు సభ్యత్వం కోల్పోయిన తేదీ నుండి, రెండు సంవత్సరాల కాలావధిపాటు కొనసాగుచుండును. మాజీ సభ్యుని దాయిత్వము.

24. మృత సభ్యుని సంపద అతడు మృతి చెందినప్పుడు రిజిస్టరైన సంఘానికి ఉన్నట్టి ఋణాల కొరకు, అతడు మృతిచెందిన నాటినుండి ఒక సంవత్సరం కాలావధిపాటు దాయిత్వాధీనమై ఉండును. మృత సభ్యుని సంపదల దాయిత్వము.

25. ఏదేని రిజిస్టరైన సంఘం సభ్యుల లేదా వాటాలను గురించి ఉంచిన ఏదేని రిజిస్టరు లేదా జాబితా అందులో నమోదైన ఈ క్రింది ఏవేని వివరాలకు ప్రథమ దృష్ట్యా సాక్ష్యమగును:– సభ్యుల రిజిస్టరు.

(ఏ) అట్టి రిజిస్టరులో లేదా జాబితాలో ఎవరేని వ్యక్తి పేరు, సభ్యునిగా నమోదైన తేదీ;

(బీ) ఎవరేని అట్టి వ్యక్తి, సభ్యత్వమును కోల్పోయిన తేదీ.

26. రిజిస్టరైన సంఘం, తమ కార్యకలాప సరళిలో క్రమబద్ధంగా ఉంచిన పుస్తకంలోని ఏదేని నమోదు యొక్క నకలును, నియమాల ద్వారా విహితపరచిన రీతిలో ధ్రువీకరించినచో దానిని, ఏదేని దావాలో లేదా శాసనబద్ధ చర్యలో అట్టి నమోదు ఉన్నదనుటకు ప్రథమ దృష్ట్యా సాక్ష్యంగా తీసుకొనవలెను. అసలు నమోదును స్వీకరింపదగిన ప్రతి కేసులోను అంతేమేరకు, అందు వ్రాసియుంచిన విషయాలకు, వ్యవహారాలకు మరియు లెక్కలకు సాక్ష్యంగా స్వీకరించవలెను. సంఘంయొక్క పుస్తకాలలోని నమోదుల రుజువు.

27. భారత రిజిస్ట్రీకరణ చట్టము, 1908 లోని 17వ పరిచ్ఛేదపు, ఉప పరిచ్ఛేదం (1) లోని ఖండములు (బీ) మరియు (సీ) లోనిది ఏదియు ఈ క్రింది వాటికి వర్తించదు:– రిజిస్టరైన సంఘం వాటాలకు డిబెంచర్లకు సంబంధించిన పత్రాలను తప్పని సరిగా రిజిస్టరు చేయనక్కరలేకుండ మినహాయింపు. 1908 లోని 16.

(1) సంఘంలోని వాటాలకు (షేర్లకు) సంబంధించిన ఏదేని పత్రం – రిజిస్టరైన అట్టి సంఘం యొక్క సంపత్తి పూర్ణత: లేక భాగత: స్థిరాస్తితో కూడి యున్నప్పటికిని; లేదా

(2) ఏదేని అట్టి సంఘంచే జారీచేయబడి, స్థిరాస్తికిగాని స్థిరాస్తిలో గాని ఏదేని హక్కును, హక్కుమూలమును లేక హితమును ఏర్పరచని, ప్రఖ్యానించని, హస్తాంతరణ చేయని, పరిమితపరచని లేక అంతరింపజేయని ఏదేని డిబెంచరు - అది అట్టి సంఘం ఒక రిజిస్ట్రీకృత పత్రం ద్వారా తమ యావద్ స్థిరాస్తిని గాని అందలి భాగమును గాని అందలి ఏదేని హితమును గాని అట్టి డిబెంచరుదారుల మేలు కొరకు ట్రస్టీలకు ట్రస్టుపై తాకట్టుపెట్టి, హస్తాంతరణచేసి, లేక ఇతర విధంగా అంతరణచేసి సమకూర్చిన ప్రతిభూతికి ఆ డిబెంచరుదారుకు హక్కు కలిగించునట్టి మేరకు తప్ప; లేదా

(3) ఏదేని అట్టి సంఘంచే జారీచేయబడిన ఏదేని డిబెంచరుపై వ్రాసిన చేసిన ఏదేని పీటివ్రాత లేక ఆ డిబెంచరు అంతరణ.

ఆదాయపు పన్ను స్టాంపు సుంకము రిజిస్ట్రేషను ఫీజుల నుండి మినహాయించుటకు అధికారము.

28. (1) ఏదేని రిజిస్టరైన సంఘం లేదా రిజిస్టరైన సంఘపు తరగతి విషయంలో, ఆ సంఘపు లాభాలపై, లేక ఆ సంఘం సభ్యులు లాభాల బాబతున తీసుకొన్న లాభాంశములపై (డివిడెండ్లు) లేదా ఇతర చెల్లింపులపై చెల్లించవలసిన ఆదాయపు పన్నును కేంద్ర ప్రభుత్వం, రాజపత్రంలో అధిసూచన ద్వారా మాఫీ చేయవచ్చును.

x x x x x x x x x

(2) ఏదేని రిజిస్టరైన సంఘం లేదా రిజిస్టరైన సంఘం యొక్క తరగతి విషయంలో,-

(ఏ) రిజిస్టరైన సంఘంగాని దాని తరఫున గాని, లేక ఎవరేని అధికారి, లేదా సభ్యుడు గాని నిష్పాదించినట్టి అట్టి సంఘపు కార్యకలాపాలకు సంబంధించినట్టి పత్రాలపై లేదా ఏదేని అట్టి పత్రాల తరగతిపై తత్సమయమున అమలునందున్న శాసనం క్రింద విధించదగు స్టాంపు సుంకమును,

(బీ) తత్సమయమున అమలునందున్న రిజిస్ట్రీకరణ శాసనం క్రింద చెల్లించవలసిన ఏదేని ఫీజును,

ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా మాఫీ చేయవచ్చును.

వినిమయపత్రాలు, చెక్కులు, ప్రామిసరీనోట్లు, వహనపత్రాలు, పరపతి పత్రాలు, భీమాపాలసీలు, వాటాల (షేర్ల) మరియు డిబెంచర్ల అంతరణ, పరోక్షీలు మరియు రసీదులకు సంబంధించిన స్టాంపు సుంకం విషయంలో మరియు సంవిధానమునకు గల ఏడవ అనుసూచిలోని సూచి I యొక్క 96వ నమోదు క్రిందకు వచ్చు ఏదేని స్టాంపు సుంకం విషయంలో ఈ ఉపపరిచ్ఛేదంలో 'ప్రభుత్వం' అనగా కేంద్ర ప్రభుత్వమనియు పైన చెప్పినట్లు తప్ప రాజ్య ప్రభుత్వమనియు అర్థము.

<u>రిజిస్టరైన సంఘాల ఆస్తి మరియు నిధులు</u>

అప్పు ఇచ్చుటపై నిర్బంధన.

29. (1) రిజిస్టరైన సంఘం, తమ సభ్యునికి తప్ప మరే వ్యక్తికిని అప్పు ఈయరాదు:

అయితే, రిజిస్ట్రారు యొక్క సాధారణ లేక ప్రత్యేక మంజూరీతో, ఒక రిజిస్టరైన సంఘం మరొక రిజిస్టరైన సంఘానికి అప్పులు ఈయవచ్చును.

(2) రిజిస్ట్రారు మంజూరీతో తప్ప, అపరిమిత దాయిత్వంగల సంఘం, చరాస్తుల ప్రతిభూతి (సెక్యూరిటీ)పై డబ్బు అప్పుగ ఈయరాదు.

(3) రాజ్య ప్రభుత్వం, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఏదేని రిజిస్టరైన సంఘం యొక్క లేదా రిజిస్టరైన సంఘాల తరగతి యొక్క స్థిరాస్తుల తాకట్టుపై డబ్బు అప్పు ఇచ్చుటను నిషేధించవచ్చును లేదా పరిమితం చేయవచ్చును.

అప్పు తీసుకొనుటపై నిర్బంధన.

30. రిజిస్టరైన సంఘం, నియమాలు మరియు ఉపవిధుల ద్వారా విహిత పరచిన మేరకు మరియు అట్టి షరతుల క్రింద మాత్రమే, సభ్యులు కాని వ్యక్తుల నుండి, డిపాజిట్లను, అప్పులను స్వీకరించవలెను.

సభ్యులు కాని వారితో జరుపు ఇతర వ్యవహారాలపై నిర్బంధనలు.

31. పరిచ్ఛేదములు 29 మరియు 30 లలో నిబంధించినట్లు తప్ప, రిజిస్టరైన సంఘం, సభ్యులు కాని వ్యక్తులతో జరుపు వ్యవహారాలు, రాజ్య ప్రభుత్వం నియమాల ద్వారా విహితపరచినట్టి నిషేధాలు, నిర్బంధనలు ఏవేని ఉన్నచో వాటికి లోబడియుండవలెను.

నిధుల పెట్టుబడి.

32. (1) రిజిస్టరైన సంఘం తమ నిధులను,-

(ఏ) ప్రభుత్వ పొదుపు (సేవింగ్సు) బ్యాంకులో లేక;

1882 లోని 2.

(బీ) భారత ట్రస్టుల చట్టము, 1882 యొక్క 20వ పరిచ్ఛేదంలో నిర్దిష్టపరచిన ఏవేని ప్రతిభూతుల (సెక్యూరిటీల)లో లేక

(సీ) ఏదేని రిజిస్టరైన ఇతర సంఘం వాటాల (షేర్ల)లో లేదా ప్రతిభూతిపై; లేక

(డీ) ఈ ప్రయోజనం కొరకు, రిజిస్ట్రారు ఆమోదించిన ఏదేని బ్యాంకు వద్ద లేదా బ్యాంకింగు వ్యాపారం నిర్వహించుచున్న వ్యక్తివద్ద;

(ఈ) నియమాల ద్వారా అనుమతింపబడిన ఏదేని ఇతర పద్ధతిలో

పెట్టుబడి పెట్టవచ్చును లేదా డిపాజిటు చేయవచ్చును.

(2) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వం పెట్టిన ఏవేని పెట్టుబడులు, చేసిన ఏవేని డిపాజిట్లు ఈ చట్టము అమలునందుండి యుండినట్లయితే శాసనమాన్యత కలిగియుండెడివైనచో వాటిని ఇందుమూలంగా ఆమోదించి ఖాయపరచడమైనది.

నిధులను లాభాల రూపంలో పంచరాదు.

33. రిజిస్టరైన సంఘం నిధులలోని ఏ భాగాన్ని గాని, సభ్యులకు బోనసుగా లాభాంశంగా (డివిడెండుగా) లేక ఇతర విధంగా పంచరాదు;

అయితే, ఏదేని సంవత్సరపు నికర లాభాలలో కనీసం నాల్గింట ఒక వంతు రిజర్వు నిధికి జమచేసి, అట్టి మిగతా లాభాలలో నుండి మరియు పంపిణీ కొరకు లభ్యమగు ఏవేని గతకాలపు లాభాల నుండి నియమాల ద్వారా, లేక ఉపవిధుల ద్వారా విహితపరచినట్టి మేరకు మరియు అట్టి షరతులకు లోబడి సభ్యులకు చెల్లించవలెను:

అంతేకాకుండా, అపరిమిత దాయిత్వంగల సంఘం విషయంలో,– రాజ్య ప్రభుత్వం, ఈ విషయంలో చేయు, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు లేకుండ లాభాలను పంపిణీ చేయరాదు.

ధార్మిక ప్రయోజనం కొరకు అభిదాయము. 1890 లోని 6.

34. ఏదేని రిజిస్టరైన సంఘం, రిజిస్ట్రారు మంజూరుతో, ఏదేని సంవత్సరపు నికర లాభాలలో నాల్గింట ఒకవంతు రిజర్వు నిధికి జమచేసి, మిగతా నికర లాభాలలో పది శాతానికి మించని మొత్తమును, ధర్మాదాయాల చట్టము, 1890 లోని 2వ పరిచ్ఛేదంలో నిర్వచించిన ధార్మిక ప్రయోజనం కొరకు అభిదాయం చేయవచ్చును.

## కార్య వ్యవహారాల తనిఖీ

రిజిస్ట్రారుచే పరిశీలన.

35. (1) రిజిస్ట్రారు తనంతతానుగా, ఏదేని రిజిస్టరైన సంఘం ఏర్పాటును, దాని పని తీరును, ఆర్థిక పరిస్థితులను గురించి పరిశీలన జరప వచ్చును లేదా, ఈ విషయంలో తాను వ్రాతమూలకంగా చేసిన ఉత్తరువు ద్వారా ప్రాధికారమొసగిన ఎవరేని వ్యక్తిని అట్టి పరిశీలన జరపవలసినదిగా ఆదేశించ వచ్చును; మరియు కలెక్టరు కోరిన మీదటగాని, కమిటీలో అధిక సంఖ్యాకులు లేదా, సభ్యులలో మూడింట ఒక వంతుకు తక్కువ కానంతమంది దరఖాస్తుచేసిన మీదట గాని రిజిస్ట్రారు అట్టి పరిశీలన జరుపవలెను లేక పరిశీలన జరుపవలెనని అట్లు ఆదేశించవలెను.

(2) సంఘం యొక్క అధికారులు మరియు సభ్యులందరు, రిజిస్ట్రారు గాని రిజిస్ట్రారుచే ప్రాధికారం పొందిన వ్యక్తిగాని కోరునట్టి సంఘ కార్య వ్యవహారములకు సంబంధించిన సమాచారము నందజేయవలెను.

ఋణగ్రస్త సంఘం యొక్క పుస్తకాల తనిఖీ.

36. (1) రిజిస్ట్రారు, రిజిస్టరైన సంఘం యొక్క ఋణదాత దరఖాస్తు చేసిన మీదట, సంఘం యొక్క పుస్తకాలను తనిఖీ చేయవలెను. లేదా ఈ విషయంలో తాను వ్రాతమూలకంగా చేసిన ఉత్తరువు ద్వారా ప్రాధికార మొసగిన ఎవరేని వ్యక్తిని అట్టి తనిఖీ చేయవలసిందిగా ఆదేశించవలెను:

అయితే,–

(ఏ) దరఖాస్తుదారు, ఆ ఋణం ఆనాటికి బకాయిపడివుందనీ, దానిని చెల్లించవలసిందిగా తాను అడిగినను యుక్తమైన గడువులోపల దానిని తీర్చలేదని రిజిస్ట్రారుకు రూఢిపరచవలెను; మరియు

(బీ) చేయదలపెట్టిన తనిఖీ ఖర్చుల నిమిత్తము రిజిస్ట్రారు కోరునట్టి పైకమును, దరఖాస్తుదారు ప్రతిభూతిగా డిపాజిటు చేయవలెను.

(2) రిజిస్ట్రారు, ఏదేని అట్టి తనిఖీ ఫలితాలను, ఆ ఋణదాతకు తెలియ జేయవలెను.

పరిశీలన ఖర్చులు.

37. 35వ పరిచ్ఛేదం క్రింద పరిశీలన లేదా 36వ పరిచ్ఛేదం క్రింద తనిఖీ జరుపబడినయెడల రిజిస్ట్రారు ఖర్చులను లేదా ఖర్చులలో తాను సబబని తలచునంత భాగమును సంఘం సభ్యులు లేదా పరిశీలన గాని తనిఖీగాని చేయవలెనని కోరిన ఋణదాతలు, మరియు సంఘం యొక్క అధికారులు, లేదా మాజీ అధికారుల మధ్య భాగనిర్ణయం చేయవచ్చును.

38. 37వ పరిచ్ఛేదం క్రింద ఖర్చులుగా అధినిర్ణయించిన ఏదేని మొత్తాన్ని, ఎవరి నుండి ఆ డబ్బు క్లెయిం చేయవలసి ఉన్నదో ఆ వ్యక్తి వాస్తవముగను, స్వచ్ఛందముగను నివసించుచున్న లేదా వర్తకమును సాగించుచున్న స్థలంపై అధికారితగల మేజిస్ట్రేటుకు దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట, అట్టి మేజిస్ట్రేటు అధికారితా పరిధిలోపల అట్టి వ్యక్తికిచెందిన ఏవేని చరాస్తులను కరస్థంచేసి విక్రయించుట ద్వారా వసూలు చేయవచ్చును. ఖర్చుల వసూలు.

## సంఘం యొక్క విఘటన

39. (1) 35వ పరిచ్ఛేదం క్రింద పరిశీలన జరిపిన పిమ్మట లేదా 36వ పరిచ్ఛేదం క్రింద తనిఖీచేసిన పిమ్మట, లేదా రిజిస్టర్యైన సంఘం యొక్క సభ్యులలో నాల్గింట మూడు వంతుల మంది సభ్యులు చేసిన దరఖాస్తు అందిన మీదట, రిజిస్ట్రారు, సంఘమును విఘటన చేయవలెనని అభిప్రాయపడినచో, అతడు ఆ సంఘం యొక్క రిజిస్ట్రీని రద్దుచేయవచ్చును. విఘటన.

(2) సంఘం యొక్క ఏ సభ్యుడైనను, ఉపపరిచ్ఛేదం (1) క్రింద ఉత్తరువు చేసిన తేదీ నుండి రెండు మాసాల లోపల, అట్టి ఉత్తరువుపై అపీలు చేయువచ్చును.

(3) సంఘం యొక్క రిజిస్ట్రీని రద్దుచేయు ఉత్తరువు చేసినప్పటి నుండి రెండు మాసాలలోపల అపీలు ఏదియు దాఖలు చేయబడనియెడల ఆ ఉత్తరువు, అట్టి కాలావధి ముగిసినప్పటి నుండి అమలులోనికి వచ్చును.

(4) రెండు మాసాల లోపల అపీలు దాఖలు చేయబడినయెడల, ఆ ఉత్తరువును అపీలు ప్రాధికారి ఖాయపరచు నంతవరకు, అది అమలులోనికి రారాదు;

(5) ఈ పరిచ్ఛేదం క్రింద అపీళ్ళు ఏ ప్రాధికారికి చేయవలసియుండునో ఆ ప్రాధికారి రాజ్య ప్రభుత్వమైయుండును:

అయితే, రాజ్య ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచినట్టి రెవెన్యూ ప్రాధికారికి అపీలు చేసికొనవచ్చునని ఆదేశించవచ్చును.

40. సంఘమును రిజిస్టరు చేయుటకు అది కనీసం పదిమంది సభ్యులతో కూడియుండవలెనన్న షరతు ఉన్నయెడల, ఎప్పుడైనను సభ్యుల సంఖ్య పదికంటె తక్కువగా ఉన్నదని రిజిస్ట్రారుకు రూఢియగునట్లు రుజువు చేసినచో, రిజిస్ట్రారు, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఆ సంఘం యొక్క రిజిస్ట్రీని రద్దు చేయ వచ్చును. సంఘం యొక్క రిజిస్ట్రీని రద్దు చేయుట.

41. సంఘం యొక్క రిజిస్ట్రీని రద్దుచేసినయెడల,— రిజిస్ట్రీని రద్దు చేయుటవలని ప్రభావము.

(ఏ) 39వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి, రద్దుచేసిన సందర్భంలో, రద్దు ఉత్తరువు అమలులోనికి వచ్చిన తేదీ నుండి,

(బీ) 40వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి, రద్దుచేసిన సందర్భంలో రద్దు ఉత్తరువు తేదీనుండి

ఆ సంఘం ఒక నిగమ నికాయముగా దాని అస్థిత్వమును కోల్పోవును (ఉండకుండును).

పరిసమాపనం. 42. (1) 39వ పరిచ్ఛేదం, లేదా 40వ పరిచ్ఛేదం క్రింద సంఘం యొక్క రిజిస్ట్రీని రద్దుచేసినయెడల, రిజిస్ట్రారు, ఆ సంఘం యొక్క సమాపకుడుగా ఒక సమర్థ వ్యక్తిని నియమించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింద నియమింపబడిన సమాపకుడు ఈ క్రింది అధికారములను కలిగియుండును.

(ఏ) సంఘం తరఫున, తన పదవీనామంతో దావాలను, శాసనబద్ధ చర్యలను ప్రారంభించుట లేదా వాటిలో ప్రతివాదం చేయుట;

(బీ) సంఘపు సంపత్తులకు, సంఘం సభ్యులు, మాజీ సభ్యులు చేయవలసియుండు అభిదాయములను నిర్ధారణ చేయుట;

(సీ) సంఘంపై గల క్లెయిములన్నిటిని దర్యాప్తు చేయుట మరియు ఈ చట్టపు నిబంధనలకు లోబడి క్లెయిముదార్ల మధ్య ఏర్పడు పూర్వకతా ప్రశ్నలపై నిర్ణయము నొసగుట;

(డీ) సమాపన ఖర్చులను ఎవరెవరు, ఏఏ అనుపాతములలో భరింప వలెనో నిర్ధారణ చేయుట;

(ఈ) సంఘపు సంపత్తుల సేకరణ మరియు పంపిణీకు సంబంధించి సంఘ కార్యవ్యవహారాలను పరిసమాప్తము చేయుటకు ఆవశ్యకమని తనకు తోచినట్టి, ఆదేశాలను ఇచ్చుట.

(3) ఏవేని నియమాలకు లోబడి, ఈ పరిచ్ఛేదం క్రింద నియమింపబడిన
1908 లోని 5. సమాపకుడు, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానం విషయంలో నిబంధించినట్టి పద్ధతుల ద్వారానే (వీలైనంతమేరకు) అట్టి రీతిగానే సాక్షులను సమను చేయుటకు వారు హాజరగునట్లు చేయుటకు, దస్తావేజులను తప్పనిసరిగా దాఖలు చేయునట్లు బలవంతపెట్టుటకు అధికారమును–ఈ పరిచ్ఛేద ప్రయోజనములను నెరవేర్చుటకు అట్టి అధికారాలను ఆవశ్యకమైనంత మేరకు – కలిగియుండును:

(4) ఈ పరిచ్ఛేదం క్రింద సమాపకుడు చేసిన ఏదేని ఉత్తరువుపై అపీలు చేయుటకు నియమాల ద్వారా నిబంధన చేసినయెడల, ఆ అపీలును జిల్లా న్యాయాధీశుని న్యాయస్థానంలో అపీలు చేయవచ్చును;

(5) ఈ పరిచ్ఛేదం క్రింద చేసిన ఉత్తరువులను, దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట ఈ క్రింది విధంగా అమలు జరుపవలెను:–

(ఏ) ఆ ఉత్తరువులను సమాపకుడు చేసినట్లయితే, స్థానిక అధికారిత గల ఏదేని సివిలు న్యాయస్థానం, తాను ఇచ్చిన డిక్రీని అమలుజరుపు రీతిగానే అమలు జరుపవలెను;

(బీ) ఆ ఉత్తరువును, అపీలుపై జిల్లా న్యాయాధీశుని న్యాయస్థానం చేసినట్లయితే, అట్టి న్యాయస్థానం తనవద్ద ఉన్న ఏదేని దావాలో తాను ఇచ్చిన డిక్రీని అమలుజరుపు రీతిగానే అమలు జరుపవలెను.

(6) ఇందు ఇంతకు పూర్వం అభివ్యక్తంగా నిబంధింపబడినంత వరకు తప్ప, ఏ సివిలు న్యాయస్థానానికి గాని, ఈ చట్టము క్రింద రిజిస్టరైన సంఘం యొక్క విఘటనకు సంబంధించిన ఏ విషయంలోను ఎట్టి అధికారిత ఉండదు.

## నియమాలు

43. (1) రాజ్య ప్రభుత్వం రాజ్యమంతటికి లేదా అందలి ఏదేని భాగానికి, రిజిస్టరైన ఏదేని సంఘానికి లేదా అట్టి సంఘాల తరగతికి, ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకై, నియమాలు చేయవచ్చును. నియమాలు.

(2) ప్రత్యేకించియు పై అధికారం యొక్క వ్యాపకతకు భంగం వాటిల్లకుండ, అట్టి నియమాలలో,–

(ఏ) 5వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, ఒక సభ్యుడు సంఘంలో ఎక్కువతెక్కువ ఎన్ని వాటాలను లేక సంఘపు మూలధనంలో ఎక్కువతెక్కువ ఎంత భాగాన్ని కలిగియుండవచ్చునో విహితపరచవచ్చును;

(బీ) సంఘం యొక్క రిజిస్ట్రీకరణ కొరకు, దరఖాస్తు చేయుటకు ఉపయోగించవలసిన ప్రరూపములను, పాటించవలసిన షరతులను, అట్టి దరఖాస్తుల విషయంలో ప్రక్రియను విహితపరచవచ్చును;

(సీ) ఏ విషయాల కొరకు సంఘం ఉపవిధులను చేయవచ్చునో లేదా చేయవలెనో, ఆ ఉపవిధులను చేయుటలో, మార్పు చేయుటలో మరియు రద్దు చేయుటలో ఏ ప్రక్రియను పాటించవలెనో మరియు అట్లు చేయుటకు, మార్పు చేయుటకు లేక రద్దు చేయుటకు ముందు ఏ షరతులను నెరవేర్చవలెనో విహితపరచవచ్చును;

(డీ) సభ్యులుగా చేర్చుకొనుటకై దరఖాస్తు చేయు లేదా సభ్యులుగా చేర్చుకొనబడిన వ్యక్తులు పాటించవలసిన షరతులను విహితపరచవచ్చును మరియు సభ్యుల ఎన్నికను గురించియు, వారిని చేర్చుకొనుటను గురించియు, సభ్యత్వపు హక్కును వినియోగించుటకు ముందు చేయవలసిన చెల్లింపును మరియు ఆర్జించవలసిన హితమును గురించియు నిబంధనలు చేయవచ్చును;

(ఈ) వాటాల (షేర్ల) ద్వారా గాని, డిబెంచర్ల ద్వారా గాని ఇతర విధంగా గాని నిధులను ఏరీతిగా సేకరించవచ్చునో క్రమబద్ధం చేయవచ్చును;

(ఎఫ్) సభ్యుల సాధారణ సమావేశాలను గురించియు, అట్టి సమావేశాల్లో అనుసరించవలసిన ప్రక్రియను గురించియు, అట్టి సమావేశాల్లో వినియోగించవలసిన అధికారాలను గురించియు నిబంధనలు చేయవచ్చును;

(జీ) కమిటీ సభ్యులను మరియు ఇతర అధికార్లను నియమించుట, వారిని సస్పెండుచేయుట మరియు తొలగించుటను గురించియు, కమిటీ సమావేశాల్లో అనుసరించవలసిన ప్రక్రియను గురించియు, కమిటీ లేదా ఇతర అధికారులు వినియోగించవలసిన అధికారములను, నిర్వహించవలసిన కర్తవ్యములను గురించియు నిబంధనలు చేయవచ్చును;

(హెచ్) సంఘం నిర్వహించవలసిన లెక్కలను పుస్తకాలను విహితపరచ వచ్చును మరియు అట్టి లెక్కల ఆడిటు, అట్టి ఆడిటు కొరకు ఏవేని చార్జీలను చెల్లించవలసినచో, అట్టి చార్జీలను గురించియు సంఘపు సంపత్తులను, దాయిత్వము లను చూపు బ్యాలెన్సు షీట్లను, నియతకాలికంగా ప్రచురించుటను గురించియు నిబంధనలు చేయవచ్చును;

(ఐ) రిజిస్ట్రారుకు, సంఘం సమర్పించవలసిన వివరణలను (రిటర్నులను) విహితపరచవచ్చును; అట్టి వివరణలను ఏ వ్యక్తులు సమర్పించ వలెనో, ఏ ప్రరూపంలో సమర్పించవలెనో నిబంధనలు చేయవచ్చును;

(జే) సంఘం యొక్క పుస్తకాలలోని నమోదుల నకళ్లను, ఏ వ్యక్తి మరియు ఏ ప్రరూపంలో ధ్రువీకరించవచ్చునో విహితపరచవచ్చును.

(కే) సభ్యుల రిజిస్టరును, సభ్యుల దాయిత్వం వాటాల ద్వారా పరిమిత మైనయెడల వాటాల (షేర్ల) రిజిస్టరును ఏర్పాటు చేయుటకు మరియు దానిని నిర్వహించుటకు నిబంధనలు చేయవచ్చును;

(ఎల్) సంఘం సభ్యుల మధ్య, లేదా మాజీ సభ్యుల మధ్య లేదా ఎవరేని సభ్యుని ద్వారా లేదా మాజీ సభ్యుని ద్వారా క్లెయిము చేయు వ్యక్తుల మధ్య లేదా ఎవరేని సభ్యునికి లేదా మాజీ సభ్యునికి లేక అట్లు క్లెయించేయు వ్యక్తులకు మరియు కమిటీకి లేదా ఎవరేని అధికారికి మధ్య సంఘ కార్యకలాపాలకు సంబంధించి ఉన్న ఏదేని వివాదమును నిర్ణయం కొరకు రిజిస్ట్రారుకు లేక అతడు అట్లు ఆదేశించినచో, మధ్యవర్తికి నిర్దేశించవలెనని ఆదేశించినచో అట్లు నిబంధనలు చేయ వచ్చును, మరియు అట్టి మధ్యవర్తిని లేదా మధ్యవర్తులను నియమించు పద్ధతిని, రిజిస్ట్రారు సమక్షంలో లేదా అట్టి మధ్యవర్తి లేదా మధ్యవర్తుల సమక్షంలో జరుగు చర్యలలోను రిజిస్ట్రారు ఒసగిన నిర్ణయాలను, లేదా మధ్యవర్తుల అధినిర్ణయాలను అమలుపరచుటలోను అనుసరించవలసిన ప్రక్రియను విహితపరచ వచ్చును;

(యమ్) సభ్యులు ఉపసంహరించుకొనుటకు లేదా వారిని బహిష్క రించుటకు, ఉపసంహరించుకొను లేదా బహిష్కరింపబడు సభ్యులకు, ఏవేని చెల్లింపులు చేయవలసివున్నచో ఆ చెల్లింపులను గురించియు మాజీ సభ్యుల దాయిత్వములను గురించియు నిబంధనలు చేయవచ్చును;

(యన్) మృత సభ్యునికి గల హితము యొక్క విలువను నిశ్చయించు పద్ధతి గురించియు, అట్టి హితమును ఎవరికి చెల్లించవలెనో లేదా అంతరణ చేయవలెనో ఆ వ్యక్తిని నామనిర్దేశం చేయుటను గురించియు నిబంధనలు చేయ వచ్చును;

(ఓ) అప్పుల కొరకు దరఖాస్తుచేయు సభ్యులు, ఏ చెల్లింపులను చేయవలెనో ఏ షరతులను పాటించవలెనో ఎంత కాలావధికి అప్పులు ఈయవచ్చునో, ఒక్కొక్క సభ్యునికి ఎంత మొత్తం అప్పు ఈయవచ్చునో విహితపరచవచ్చును;

(పీ) రిజర్వు నిధులను ఏర్పాటు చేయుట మరియు వాటిని నిర్వ హించుటను గురించియు ఆ నిధులను వినియోగింపదగు ఉద్దేశములను గురించియు,

సంఘం నియంత్రణ క్రింద గల ఏవేని నిధులను పెట్టుబడి పెట్టుటను గురించియు నిబంధనలు చేయవచ్చును;

(క్యూ) సంఘం, తమ సభ్యుల సంఖ్యను ఎంతకు పరిమితం చేయ వచ్చునో, విహితపరచవచ్చును;

(ఆర్) అపరిమిత దాయిత్వం గల సంఘం యొక్క సభ్యులకు, లాభాలను పంచుటకైన షరతులను, సంఘాలు చెల్లించదగు లాభాంశపు (డివిడెండు) గరిష్ఠ రేటును విహితపరచవచ్చును;

(యుస్) 39వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, ఏ కేసులలో రిజిస్ట్రారు యొక్క ఉత్తరువులపై అపీలు చేయవచ్చునో నిర్ధారణ చేయవచ్చును; అట్టి అపీలు చేయుటకు, వాటిని పరిష్కరించుటకు అనుసరించవలసిన ప్రక్రియను విహితపరచవచ్చును;

(టీ) 42వ పరిచ్ఛేదం క్రింద నియమింపబడిన సమాపకుడు, అనుసరించవలసిన ప్రక్రియను, అట్టి సమాపకుని ఉత్తరువుపై అపీలు చేయదగు కేసులను విహితపరచవచ్చును;

(3) రాజ్య ప్రభుత్వం, తాను సబబని తలచునట్టి షరతులు ఏవేని ఉన్నచో వాటికి లోబడి, ఈ పరిచ్ఛేదం క్రింద, నియమాలు చేయుటకు గల అధికారాలన్నిటిని లేక వాటిలో ఏవేని అధికారాలను, ప్రత్యాయోజనపుటుత్తరువులో నిర్దిష్టపరచిన ప్రాధికారికి ప్రత్యాయోజనం చేయవచ్చును;

(4) నియమాలు చేయుటకు ఈ పరిచ్ఛేదం ద్వారా ఒసగిన అధికారం, ఆ నియమాలను ముందుగా ప్రచురించి చేయవలెనను షరతులకు లోబడియుండును.

(5) ఈ పరిచ్ఛేదం క్రింద చేసిన నియమాలన్నిటిని రాజపత్రంలో ప్రచురించవలెను, అట్లు ప్రచురించిన మీదట అవి ఈ చట్టంలోనే అనుశాసించి యుండిన ఎట్లో అట్లు అమలు కలిగియుండును.

(6) ఈ చట్టము క్రింద రాజ్య ప్రభుత్వం చేసిన ప్రతి నియమమును దానిని చేసిన తరువాత సాధ్యమైనంత శీఘ్రంగా రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

## <u>వివిధ విషయాలు</u>

44. (1) 37వ పరిచ్ఛేదం క్రింద, ప్రభుత్వానికి రావలెనని అధినిర్ణయించిన ఏవేని ఖర్చులతోసహా, రిజిస్టరైన సంఘం నుండి, లేదా, రిజిస్టరైన సంఘం యొక్క ఎవరేని అధికారి లేదా సభ్యుడు లేదా మాజీ సభ్యుని నుండి ప్రభుత్వానికి రావలసిన అన్ని మొత్తములను, భూమిశిస్తు బకాయిలవలె, అదేరీతిలో వసూలు చేయవచ్చును.

ప్రభుత్వానికి రావలసిన మొత్తముల వసూలు.

(2) రిజిస్టరైన సంఘం నుండి ప్రభుత్వానికి రావలసియుండి, ఉప పరిచ్ఛేదం (1) క్రింద వసూలు చేయదగిన మొత్తములను ప్రథమత: సంఘపు ఆస్తుల నుండి, ద్వితీయత:, సభ్యుల దాయిత్వం పరిమితమైయున్న సంఘం విషయంలో, వారి దాయిత్వ పరిమితికి లోబడి ఆ సభ్యుల నుండి, తృతీయత: ఇతర సంఘాల విషయంలో, సభ్యుల నుండి వసూలు చేయవచ్చును.

సంఘాలను రిజిస్ట్రీకరణ షరతుల నుండి మినహాయించు అధికారము.

45. ఈ చట్టములో ఏమియున్నప్పటికినీ, రాజ్య ప్రభుత్వం, ప్రతి కేసులో ప్రత్యేక ఉత్తరువు ద్వారా తాము విధించు షరతులు ఏవేని ఉన్నచో, వాటికి లోబడి ఏ సంఘమునైనను రిజిస్ట్రీకరణకు సంబంధించి, ఈ చట్టము అపేక్షించిన వాటిలో దేనినుండియైనను మినహాయించవచ్చును.

రిజిస్టరైన సంఘాలను చట్టపు నిబంధనల నుండి మినహాయించు అధికారము.

46. రాజ్య ప్రభుత్వం, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, ఏదేని రిజిస్టరైన సంఘాన్ని, ఈ చట్టపు నిబంధనలలో దేనినుండియైనను మినహాయించ వచ్చును, లేదా ఉత్తరువులో నిర్దిష్టపరచినట్టి మార్పులతో అట్టి నిబంధనలు అట్టి సంఘానికి వర్తించవలెనని ఆదేశించవచ్చును.

"సహకార" అను పదమును ఉపయోగించుటప్ప నిషేధము.

47. (1) రిజిస్టరైన సంఘం కానట్టి ఏ వ్యక్తియు రాజ్య ప్రభుత్వపు మంజూరీ లేకుండ 'సహకార' అను పదము భాగంగా గల ఏదేని పేరుతో లేదా సంక్షిప్త నామంతో వ్యాపారమును చేయరాదు లేదా కార్యకలాపాలను సాగించరాదు;

అయితే, ఈ చట్టము అమలులోనికి వచ్చిన తేదీనాటికి ఎవరేని వ్యక్తి, ఏ పేరుతో లేక సంక్షిప్త నామంతో వ్యాపారమును చేయుచున్నాడో లేదా కార్య కలాపమును సాగించుచున్నాడో, ఆ పేరును లేక సంక్షిప్త నామమును అతడు గాని, అతని హితోత్తరాధికారి గాని ఉపయోగించుటకు ఈ పరిచ్ఛేదంలో నున్నదేదియు వర్తించదు.

(2) ఈ పరిచ్ఛేదంలోని నిబంధనలను ఉల్లంఘించు వారెవరైనను ఏబది రూపాయల దాకా ఉండగల జుర్మానాతో శిక్షింపబడుదురు. ఆ అపరాధం కొనసాగు చున్న సందర్భంలో, ఆ అపరాధమునకై దోషస్థాపన జరిగిన పిమ్మట అదే అపరాధం కొనసాగుచుండు ప్రతి దినమునకు అయిదు రూపాయల జుర్మానాతో శిక్షింప బడుదురు.

భారత కంపెనీల చట్టము, 1882 వర్తించకుండుట. 1882 లోని 6.

48. భారత కంపెనీల చట్టము, 1882 లోని నిబంధనలు, రిజిస్టరైన సంఘాలకు వర్తించవు.

ఇప్పుడున్న సంఘాల వ్యావృత్తి.

49. సహకార పరపతి సంఘాల చట్టము, 1904 క్రింద రిజిస్టరైయుండి, ఇప్పుడున్న ప్రతి సంఘమును, ఈ చట్టము క్రింద రిజిస్టరైనదిగా భావించవలెను. దాని ఉపవిధులు, ఈ చట్టములోని అభివ్యక్త నిబంధనలకు అనుగుణంగా లేనంత మేరకు, అవి మార్పు చేయబడనంతవరకు లేదా రద్దు చేయబడనంతవరకు అమలులో కొనసాగును.

1914 లోని 17.

50. (రద్దు) రెండవ రద్దు మరియు సవరణ చట్టము, 1914 లోని పరిచ్ఛేదము 3 అనుసూచి II ద్వారా రద్దు చేయడమైనది.